

# అక్షరార్చన

AKSHARARCHANA



## 5.సుభాషితాలు – పాఠ్య ప్రణాళిక



N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

పాఠం పేరు: సుభాషితాలు

తరగతి: 6 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 15

***సాధించాల్సిన సామర్థ్యాలు:-***

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని పద్యాలను భావ,రాగయుక్తంగా చదివి,భావాలను సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని పద్యాలు సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పద్యభావాలను అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: పద్యభావాల ఆధారంగా నేర్చుకున్న మంచి గుణాలను రాయడం.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: యడాగమసంధి, సమాసం –ద్వంద్వ సమాసం గురించి తెలుసుకోవడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

మొక్కై వంగనిది మ్రానై వంగునా? అన్నట్లు పిల్లల లేత మనస్సులలో నైతిక విలువలు అనబడే విత్తనాలు చల్లకపోతే పెద్దయిన తర్వాత సత్ప్రవర్తన అనబడే వృక్షాలు ఎక్కడినుండి వస్తాయి? అందుకే విద్యార్థుల సుతిమెత్తని మనసులలో నైతిక విలువలు పెంపొందింప చేయడానికి,వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ 'సుభాషితాలు'అను పాఠ్యాంశం ఉపకరిస్తుంది. నైతిక విలువలు ,కాలం విలువ,చదువు విలువ,మాట విలువ మొదలైన అంశాలను విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

అ) ప్రక్రియ : శతకం. ** ప్రాచీన పద్య ఛందస్సు ను అనుసరించి రచించిన తెలుగు పద్యాలు వృత్తం,జాతి,ఉపజాతులు అని 3 విధాలు**

1.శతకం అంటే 100 పద్యాల రచన. (కొన్ని శతకాలలో 100 కు పైగా కూడా పద్యాలు ఉండవచ్చు)

2.శతక పద్యాల చివర ' మకుటం' ఉంటుంది (మకుటం అనగా ' కిరీటం' అని అర్థం. మనిషికి కిరీటం ఎంతటి అందాన్ని ఇస్తుందో పద్యానికి అలా)

ఉదా:తెలుగు బిడ్డా!, విశ్వదాభిరామ వినురవేమా!, సుమతీ!, దాశరథీ కరుణాపయోనిధీ ! ము.వి.

3. ఇవి 'ముక్తకాలు' (అనగా ఏ పద్యభావం ఆ పద్యభావంతో పరిసమాప్తమౌతుంది. ఈ పద్యాలు స్వతంత్రాలు.)

4. కవి పద్యాన్ని ఏఛందస్సుతో ప్రారంభిస్తే శతకం అంతా అదే ఛందస్సుతో అన్నీ పద్యాలు రాయాల్సి ఉంటుంది.

ఆ) ఆధారం : వివిధ కవుల శతక రచనలు .

ఇ) ప్రత్యేకత : గడిచిపోయిన కాలం తిరిగిరాదు,చదువు గొప్పతనం,వాక్పారుష్యము లేకుండుట,మేలు చేసినవారిని గుర్తుంచుకోవటం,సమాజంలో మెలిగే విధానం, ఎలాంటి వారికి సహాయం చెయ్యాలి?, మంచి కుమారుని లక్షణాలు, వివిధ శతక కవుల శతకాల పరిచయం ఇత్యాది.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశంలోని పద్యాలను భావంతో ,రాగంతో పాడగలగడం.

2. పద్యాలలోని నీతిని గ్రహింపజేసి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం.

3. పాఠంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగింపజేయడం.

4. కొన్ని శతకాలను సేకరించి శతక పద్యాలను నేర్చుకొనేలా వారిలో ఆసక్తిని కలిగించడం .

ఉ). పరిశీలనా గ్రంథాలు: తెలుగు పూలు,వేమన,తెలుగుబాల,కుమారీ,కుమార,కాళికాంబ సప్తశతి,భాస్కర,దాశరథిశతకాలు, మహాభారతం. తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | వినడం – ఆలోచించి మాట్లాడడం<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | 1. ఉపోద్ఘాతం-పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్మిఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>ఈ రోజు మనం కొన్ని నీతిపద్యాలను నేర్చుకుందాం !<br>*శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br><br>2. బోధన,చర్చ - అవగాహన<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*శతక ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br>సుభాషితాలు<br><br>**శతకం –ప్రక్రియ**<br>1. శతకం అనగా నూరు పద్యాల రచన.<br>2. ఇవి ముక్తకాలు.<br>3.మకుట నియమాన్ని కలిగి ఉంటాయి<br>4.భక్తిని,నీతిని బోధిస్తాయి.. | 1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. గురువుగారు శిష్యులకు ఎటువంటి పద్యాలను చెబుతున్నారు?<br>3. ఇలాంటి నీతి పద్యాలను కొన్నిటిని తెల్పండి?<br>4. ఇటువంటి పద్యాలను ఏమంటారు?<br>5.నీతిపద్యాలు ఎక్కువగా ఎక్కడ లభిస్తాయి?<br><br>సుభాషితాలు నేర్చుకోవడం వలన కలిగే ఉపయోగాలు తెల్పండి.<br>శతకం అంటే ఏమిటి? |


-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | * విద్యార్థులకు సూచనలు<br><br>1,2&3 పద్యాలు<br>1.కడచి పోయి నట్టి క్షణము ..<br>..........చదువు తెలుగు బిడ్డా!<br><br>2.భూమి నాదియన్న ..........<br>................వినుర వేమ!<br><br>3.దొరలుదోచలేరు............<br>..................తెలుగు బాల! | 1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ<br>2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. |  | 1. నీతిపద్యాలను తెలిపే కొన్ని శతకాల పేర్లు తెల్పండి.<br>2. శతకం అనగానేమి?<br><br>1.కదనం = యుద్ధం<br>2.బుధులు = పండితులు<br>రోషము=కోపము (సొంత వాక్యం వ్రాయండి)<br>* కోపము మనిషి పతనానికి కారణమౌతుంది.<br>1. ఏ క్షణము తిరిగి రాదు ?<br>జ) గడిచిపోయిన క్షణము<br>2. వేమన శతకము మకుటం ఏమిటి?<br>జ) విశ్వదాభిరామ వినుర వేమ<br>3. విద్య ఎలాంటిది?<br>జ)విద్యాధనాన్ని దొరలు దోచలేరు,దొంగలు ఎత్తుకుపోలేరు, అన్నదమ్ములు పంచుకోలేరు,విద్యాధనమే ప్రపంచానికి మూలం. |



| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
| --- | --- | --- | --- | --- |
| 3 వ పీరియడ్ | **4,5&6 పద్యాలు**<br>4.తనువున విరిగిన ........<br>...........వెడలునే యధిపా!<br><br>5.రోషావేశము జనులకు ..............<br>.................హితము దోప కుమారా!<br><br>6.మఱువ వలె .............<br>...................ధరణి కుమారీ! | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ – వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ - అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను | **చార్ట్ :**<br><br>సుభాషితాలు - 6 వ పద్యం<br>మఱవ వలె గీడు, నెన్నడు<br>మఱువంగా రాదు మేలు, మర్యాదలతో<br>దిరుగవలె సర్వ జనముల<br>దరి, బ్రేమ మెలంగవలయు ధరణి కుమారీ!<br>**భావం;** ఓ కుమారీ! ఒకరు చేసిన కీడు మరచిపోవాలి. కానీ ఇతరులు మనకి చేసిన మేలును ఎన్నడూ మరిచిపోకూడదు.<br>అందరి పట్ల అనురాగంగా, మర్యాదతో ప్రవర్తించాలి. | 1. ఏ బాణాలను తొలగించలేము ?<br>జ) మనసులో నాటుకున్న పరుషపు మాటలనే బాణాలను<br>2. రోషావేశములు వేటిని అంటగడతాయి?<br>జ) పాపాలను<br>3. మన ప్రవర్తన ఎలా ఉండాలి?<br>జ) ఒకరు చేసిన కీడు మరచిపోవాలి.కానీ ఇతరులు మనకు చేసిన మేలును ఎన్నడూ మరువకూడదు.అందరిపట్ల అనురాగంగా,మర్యాదతో ప్రవర్తించాలి.<br><br>1.జనులు=ప్రజలు<br>సొంతవాక్య ప్రయోగం చేయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | 7,8&9 పద్యాలు<br>4.పుస్తకములు చదువ ........<br>...........హంస!కాళీకాంబ!<br><br>5.సిరిగలవానికెయ్యడల .............<br>...............నేమి ఫలంబు భాస్కరా!<br><br>6.నో చిన తల్లిదండ్రికి .............<br>...........దాశరథీ కరుణాపయోనిధీ! | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. |  | 1. వేటిని చదవడం ముఖ్యం?<br>జ) ఎదుటివారి హృదయాలను<br>2. భాస్కర శతకాన్ని రాసిన కవి గురించి తెల్పండి?<br>జ) మారద వెంకయ్య, 16 వ శతాబ్ది కవి.భాస్కర శతకాన్ని రాశారు.<br>3. దాశరథీ శతకం మకుటాన్ని తెల్పండి?<br>జ) దాశరథీ కరుణాపయోనిధీ!.<br><br>పర్యాయపదాలు<br>1.సిరి = శ్రీ,సంపద<br>ఈక్రింది పదాలకు పర్యాయ పదాలను తెల్పండి.<br>1. మేఘము=<br>2.తల్లి=<br>3.దాశరథి= |

# 3వ సోపానం

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>5 వ పీరియడ్</td>
<td>కవి పరిచయాలు<br></td>
<td><u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* బొమ్మల ఆధారంగా కవి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br><u>కవి పరిచయం-చదివించుట - వివరణ</u><br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవుల క్రమాన్ని అనుసరించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవుల గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను.</td>
<td><u>కవుల వివరాలు తెలిపే పట్టిక</u>
<table>
<tr><th>క్రమ సంఖ్య</th><th>కవి పేరు</th><th>కాలం</th><th>శతకం పేరు</th></tr>
<tr><td>1.</td><td>నార్ల చిరంజీవి</td><td>20వశతాబ్దం</td><td>తెలుగు పూలు శతకం</td></tr>
<tr><td>2.</td><td>వేమన</td><td>17 వ శతాబ్దం</td><td>వేమన శతకం</td></tr>
<tr><td>3.</td><td>కరుణశ్రీ</td><td>20 వ శతాబ్దం</td><td>తెలుగుబాల శతకం</td></tr>
<tr><td>4.</td><td>తిక్కన</td><td>13 వ శతాబ్దం</td><td>మహాభారతం</td></tr>
<tr><td>5.</td><td>పక్కి అప్పల నరసింహం</td><td>17 వ శతాబ్దం</td><td>కుమారా,కుమారీ</td></tr>
<tr><td>6.</td><td>పోతులూరి వీరబ్రహ్మం</td><td>17 వ శతాబ్దం</td><td>కాళికాంబాసప్తశతి</td></tr>
<tr><td>7.</td><td>మారద వెంకయ్య</td><td>16 వ శతాబ్దం</td><td>భాస్కర శతకం</td></tr>
<tr><td>8.</td><td>కంచర్ల గోపన్న</td><td>17 వ శతాబ్దం</td><td>దాశరథీ శతకం</td></tr>
</table>
<u>కవుల చిత్రపటాలు</u><br>


నార్ల చిరంజీవి<br>

యోగి వేమన<br>

కరుణశ్రీ<br>

కంచర్ల గోపన్న</td>
<td>1. భాస్కర శతకాన్ని రాసిన కవి గురించి తెల్పండి?<br>జ) మారద వెంకయ్య, 16 వ శతాబ్ది కవి.భాస్కర శతకాన్ని రాశారు.<br>2. దాశరథీ శతకం మకుటాన్ని తెల్పండి?<br>జ) దాశరథీ కరుణాపయోనిధీ!</td>
</tr>
</table>

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్ఛారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | ఫక్కున నవ్వు-భ్రాత జనం - విశ్వ వర్ధనం- విరసంబైన – రోషావేశాలు –దుఃఖకరం  మొ.వి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><br>**సామార్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠం అర్థం చేసుకోవడం, పద్యపాదాల అవగాహన, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పద్యాలలోని నీతులుతెలుసుకోవడంలో ,పద్యపఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని పద్యాలను రాగంతో భావానికి తగినవిధంగా పాడిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.అపరిచిత పద్యాన్ని చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**అపరిచిత పద్యం**<br>చెలిమి శిలాక్షర మెప్పుడు<br>అలుక జలాక్షరము సుజనులగు వారలకున్<br>చెలిమి జలాక్షర మెప్పుడు<br>అలుక శిలాక్షరము కుజనులగు వారలకున్ | 1.పాఠశాలలో నిర్వహించబోయే 'పద్యాలతోరణం' కార్యక్రమం కోసం ప్రకటన ఇచ్చేలా ప్రోత్సహిస్తాను.<br>2.శతక పద్యాల నీతులకు తగిన నీతి కథలను సేకరించి ఆల్బమ్ తయారు చేయండి.<br>3.కాలం విలువైంది' ఎందుకో చర్చించండి.<br>4'విద్యాగొప్పతనం.నాలుగు వాక్యాలలో రాయండి.<br><br>1.అలుక ఎవరికి జలాక్షరం?<br>..............................................<br>2.'చెరిగిపోనిది' అనే అర్థంలో కవి ఏ పదాన్ని వాడాడు?<br>......................................<br>3.ఈ పద్యంలో ఏ పదం ఎక్కువ సార్లు వచ్చింది?<br>.....................................................<br>4.ఈ పద్యానికి శీర్షిక సూచించండి.<br>................................................ |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 6వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | 1.నీ దృష్టిలో స్నేహం అంటే ఏమిటి?<br>2.''కోపం గాని, ఆవేశం కాని మంచి కావు'' ఎందుకో వివరించండి.<br>3.మనం స్త్రీలను ఎందుకు గౌరవించాలి?<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><br>సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>౨.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | 1.ఎటువంటి వారికి సహాయం చేయాలి? ఈ విషయాన్ని కవి ఎలా తెలియజేశారు.<br>2.మంచి కుమారునికి ఉండవలిసిన లక్షణం ఏమిటి?.<br>3.పాఠ్యాంశం ఆధారంగా మీరు నేర్చుకున్న మంచి గుణాలను రాయండి?<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) ౨౮౬౬౬47047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామర్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1.సిరి కలిగి ఉండటం వలన గర్వించకూడదు.<br>సిరి= సంపద<br>**పర్యాయ పదాలు**<br>1.వృక్షాలు మనల్ని రక్షిస్తాయి.<br>తరువుల రక్షణ మనందరి బాధ్యత.<br>జ) వృక్షాలు- తరువులు<br>**వ్యతిరేఖపదాలు**<br>1.ఇతరుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి.<br>మర్యాద x అమర్యాద<br>**ప్రకృతి – వికృతి**<br>శ్రీ - సిరి | *పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1. ఏ పనినైనా విచక్షణతో చేసేవారే బుధులు<br>...............................................<br>2.రైతులు ధరణిని నమ్ముకుని జీవిస్తారు.<br>...............................................<br>3.అంబుధిలో నీరు తాగడానికి పనికిరాదు.<br>...............................................<br>*కింది వాక్యాలలో పర్యాయపదాలు గుర్తించండి<br>2.భాస్కరుడు తూర్పున ఉదయిస్తాడు.<br>లోకానికి వెలుగునిచ్చేవాడు సూర్యుడు.<br>3.యుద్ధం వలన అనేక నష్టాలున్నాయి.<br>కాబట్టి రణం లేకుండా కలిసిమెలిసి ఉండాలి<br>* కింద గీతగీసిన పదాలకు వ్యతిరేఖ పదాలను రాయండి.<br>2.సంతోషం సగం బలం<br>3.ఈ ప్రదేశం సహజ సుందరంగా ఉంది.<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. శ్రీ ( ) (అ) రోసం<br>2. దీపము ( ) (ఆ ) సిరి<br>3. రోషం ( ) (ఇ) దివ్వె |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>సామార్థ్యాల సాధన – భాషాంశాలు - యడాగమ సంధి<br>1.సంధి గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>5.సంధి జరగనప్పుడు జరిగే మార్పులను 'యడాగమసంధి' ద్వారా ఎలా సంధి పదాలను సాధించ వచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | యడాగమ సంధి<br>మా+అమ్మ= (మ్+ఆ)+అ=~~మామ్మ~~ X<br>మా+అమ్మ=(మా+య్+అమ్మ)= మాయమ్మ<br>మీ+ఇల్లు=(మీ+య్+ఇల్లు)=మీయిల్లు<br>పై పదాలలో 'య్' అధనంగా వచ్చి చేరింది.<br>ఇలా చేరడాన్ని 'యడాగమం'అంటారు.<br>ఏమంటివి=ఏమి+అంటివి=(మ్+ఇ+అ=మ)<br>=ఏమంటివి(సంధి జరిగితే)<br>ఏమియంటివి=ఏమి+య్+అంటివి<br>=ఏమియంటివి(సంధి జరగకపోతే)<br>సూత్రము: సంధిలేనిచోట స్వరంబునకంటే పరమైన స్వరానికి యడాగమము వస్తుంది. | *కింది పదాలను విడదీయండి.<br>మేనయత్త=మేన+య్+అత్త<br>సరియైన=........+............<br>నాదియన్న=.......+..........<br>*కింది పదాలను విడదీయండి.<br>ఏమియంటివి=ఏమి+య్+అంటివి= (య్+అ=య)<br>వచ్చిరిపుడు=......+......(.......)<br>వచ్చిరియిప్పుడు=......+......(.......)<br>*కింది పదాలను విడదీయండి.<br>నాదన్న=నాది+అన్న<br>నాదియన్న=నాది+య్+అన్న<br>అదొకటి=.........+...........<br>అదియొకటి=.......+......+.......<br>*కింది పదాలను కలిపిరాయండి.<br>మటి+ఏమి=మటేమి=మటియేమి<br>ఇది+అంత=...........=...........<br>అది+ఎట్లు=............=............<br>కింద ఇచ్చిన పదాలను విడదీసి సంధిపేరు రాయండి.<br>కాలమూరక=......+.........(..........)<br>దీపమున్న=.........+.........(..........)<br>కింది పదాలను కలిపి సంధిపేరు రాయండి.<br>మేలు+అది=............(..............)<br>మేఘుడు+ఒక=........(..............) |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><br>సామర్థ్యాల సాధన . సమాస పరిచయం- ద్వంద్వ సమాసం<br><br>1.సమాసం గురించి పరిచయం చేస్తాను.<br>2.పదాలు విడదీసి పూర్వ,పర పదాలను గుర్తింపజేస్తాను..<br>3.సమాస నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సమాస నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>5.ద్వంద్వ సమాసాన్ని గురించి వివరిస్తాను<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br><br>సమాసములు<br>సరస్వతీమందిరం=సరస్వతి యొక్క మందిరం<br>సరస్వతి మందిరం<br>పూర్వపదం ఉత్తరపదం<br>*ఇలా అర్థవంతమైన పదాలు కలసి ఒకే పదంగా ఏర్పడటాన్ని 'సమాసం 'అంటారు.<br>సూర్యచంద్రులు=సూర్యుడును,చంద్రుడును<br>తల్లిదండ్రులు=తల్లియును,తండ్రియును<br>*సమాసంలో ఉన్న రెండు పదాలు సమాన ప్రాధాన్యం కలిగిఉంటే అది 'ద్వంద్వ సమాసం'<br>రామలక్ష్మణులు= రాముడు, లక్ష్మణుడు<br>నామవాచకం నామవాచకం<br>బాలబాలికలు=బాలురు,బాలికలు=ద్వంద్వసమాసం<br>↓ ↓<br>సమాసపదం విగ్రహవాక్యం సమాసంపేరు<br><br>సూత్రము: ఉభయపదార్థ ప్రధానంబు ద్వంద్వంబు. | *కింది పదాలను విగ్రహ వాక్యాలు రాయండి.<br>బంధుమిత్రులు=.........................<br>రాత్రింబవళ్ళు=.........................<br><br>*కింది విగ్రహవాక్యాలను సమాస పదాలుగా మార్చి రాయండి..<br>రోషమును, ఆవేశమును=.................<br>అన్నయును,తమ్ముడును=................<br>కూరయు, కాయయు=.................... |

<table>
<tr><th>పీరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>13 వ పీరియడ్</td>
<td>భాషాంశాలు</td>
<td>1. ఉపోద్ఘాతం- పలకరింపు<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>సామార్థ్యాల సాధన – విభక్తులు<br>1.పదాలమధ్య సంబంధాలను వివరిస్తాను.<br>2.కొన్ని ప్రత్యయాలను ఉపయోగించి పదాల మధ్య జరిగే మార్పులను వివరిస్తాను..<br>3.విభక్తులు పదాల మధ్య ఉపయోగించడం ద్వారా అర్థవంతమైన వాక్యాలు ఎలా ఏర్పడతాయో వివరిస్తాను .<br>4.కొన్ని ఉదాహరణల ద్వారా విభక్తులను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలను తయారుచేయిస్తాను.<br>5.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>6. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7. సొంతశైలిలో జవాబులు రాయడాని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా కొన్ని విభక్తి ప్రత్యయాలను ఉపయోగించి వాక్యాలలో విభక్తులను గుర్తించమని చెప్తాను.</td>
<td>నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>పదాల మధ్య అర్థసంబంధాన్ని ఏర్పరచడానికి ఉపయోగించే వాటిని ‘విభక్తులు’ అంటారు.<br><br>విభక్తుల పట్టిక ;<br>
<table>
<tr><th>ప్రత్యయాలు</th><th>విభక్తులు</th></tr>
<tr><td>డు, ము, వు, లు</td><td>ప్రథమా విభక్తి</td></tr>
<tr><td>ని(న్), ను(న్), ల(న్), కూర్చి, గురించి</td><td>ద్వితీయా విభక్తి</td></tr>
<tr><td>చేత(న్), చే(న్), తోడ(న్), తో(న్)</td><td>తృతీయా విభక్తి</td></tr>
<tr><td>కొఱకు(న్), కై (కోసం)</td><td>చతుర్థీ విభక్తి</td></tr>
<tr><td>వలన(న్), కంటె(న్), పట్టి</td><td>పంచమీ విభక్తి</td></tr>
<tr><td>కి(న్), కు(న్), యొక్క, లో(న్), లోపల(న్)</td><td>షష్ఠీ విభక్తి</td></tr>
<tr><td>అందు(న్), న(న్)</td><td>సప్తమీ విభక్తి</td></tr>
<tr><td>ఓ, ఓయి, ఓరి, ఓసి</td><td>సంబోధన ప్రథమా విభక్తి</td></tr>
</table>
</td>
<td>* కింది వాక్యాలను గమనించండి. చదవండి.<br>1.స్నేహం ఉన్నప్పుడుతప్పులు కనబడవు.<br>2.మాధవి పూజ కొఱకు పూలను కోసింది.<br>3.జీవితంలో జయాపజయాలు ఉంటాయి.<br><br>* పై వాక్యాలను విభక్తులు లేకుండా రాసి చదువుదాం!.<br>1.స్నేహం ఉన్నప్పుడుతప్పు ... కనబడవు.<br>2.మాధవి పూజ ..... పూలను కోసింది.<br>3.జీవితం.... జయాపజయాలు ఉంటాయి.<br><br>* విభక్తులు లేకపోతే వాక్యాలు ఎలా ఉంటాయో గమనించారు కదా!</td>
</tr>
</table>

## 8వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామార్థ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.ఒకే పదానికి అనేక అర్థాలు చెప్పడాన్ని నానార్థాలు అంటారు అని నానార్థాల ద్వారా ఏర్పడే చమత్కారాన్ని పరిచయం చేస్తాను .<br>4.కొన్ని ఉదాహరణల ద్వారా నానార్థ ప్రయోగంతో కవులు ఎలా పుస్తకాలు రాశారో తెలుపుతాను. అందులకు రాఘవపాండవీయం పుస్తకం ఉదాహరణగా చెప్తాను.<br>5.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>6. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా కొన్ని విభక్తి ప్రత్యయాలను ఉపయోగించి వాక్యాలలో విభక్తులను గుర్తించమని చెప్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br><br>హరి కుమారుడై యొప్పెడునాతడు హరి<br>హరికి దక్షిణనేత్రమౌ నాతడు హరి<br>హరికి శిరముతోడ వారాలు నాతడు హరి<br>హరికి వామాక్షమౌ యొప్పునాతడు హరి<br><br>**నానార్థాలు.**<br>హరి= కోతి,సూర్యుడు,సింహము,చంద్రుడు | హరికి గల నానార్థాలు తెల్పండి.<br><br>1. సూర్యుని కొడుకు ఎవరు?<br>2.శ్రీహరి కుడి కన్ను ఎవరు?<br>3.సింహపు తలతో ఉండేది ఎవరు?<br>4.శ్రీహరికి ఎడమకన్ను ఎవరు? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# ౨వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | <u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br><u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.

(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్